క్లుప్తంగా

బారికేడ్ల అందజేత



మంగపేట: మండల పరిధిలోని మల్లూరులో గల శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి మంగపేటకు చెందిన వెంకటసాయి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ జాన్‌డీయర్ డీలర్ సత్యశేఖర్ మూడు బారికేడ్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య, హుండీ కీపర్ శేషు, వెంకటసాయి ఎంటర్ ప్రైజెర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామ పరిధిలోని 5వ బెటాలియన్‌లో కాంట్రాక్ట్ సిబ్బందిగా పని చేస్తున్న వేల్పుగొండ నాగరాజు కుమారుడు లక్ష్మణ్ ప్రమాదవశాత్తు క్రింద పడి తలకు బలమైన గాయం అయింది. దీంతో మెదడు ఆపరేషన్ కోసం రూ.1,45000 ఆర్థిక సాయాన్ని 5వ బెటాలియన్ సిబ్బంది అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇందులో రూ.1,20000 బెటాలియన్ సిబ్బంది ఇవ్వగా, రూ.25,000లను బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ డీఎస్పీ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాస్ రావు, సోమని, రిజర్వు ఇన్‌స్పెక్టర్ కార్తీక్, శోభన్ బాబు ఆర్‌ఎస్‌ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరసేవకుడికి సన్మానం



కాళేశ్వరం: 1990 సంవత్సరంలో కరసేవకుడిగా మాడుగుల భాపుశర్మ అయోధ్యకు ఇక్కడి నుంచి ఇటుకను తీసుకు వెళ్లడంతో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు. కాగా, సోమవారం అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో భాపుశర్మ దంపతులు సన్మానించారు. ఆయన సేవలకు శాలువాతో సన్మానించి శ్రీరాముని చిత్రాన్ని బహూకరించారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. వారికి జెడ్పీటీసీ అరుణ, పలువురు అభినందనలు తెలిపారు.

చెకుముకి టాలెంట్ టెస్టు



మహాముత్తారం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెకుముకి టాలెంట్ టెస్టును సోమవారం మండలంలోని జిల్లాపరిషత్ పాఠశాలతోపాటు ములుగుపల్లి, నల్లగుంమీ నాజీపేట, కేజీబీవీ, మోడల్‌పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీఓ ఆంజనేయులు ఆయా పాఠశాలల్లోని పరీక్షకేంద్రాలను పరిశీలించారు.

నియామకం

కాటారం: యాదవ సంఘం కాటారం సబ్ డివిజన్ అడ్‌హక్ కమిటీని సోమవారం నియమించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. అడ్‌హక్ కమిటీ సభ్యులుగా గడ్డం కొమురయ్య, అబ్బినవేని ఐలయ్య, గడ్డం మల్లేశ్, చంద్రయ్య, దేవేందర్, రాజ్‌కుమార్, ఆత్మకూరి కుమార్ నియమితులయ్యారు. జిల్లాలోని గ్రామ, మండల సంఘాలు రద్దు కావడంతో నూతన కమిటీల నియామక నిర్వహణ కోసం అడ్‌హక్ కమిటీని నియమించుకున్నట్లు సంఘం నాయకులు పేర్కొన్నారు.

నలుగురి రిమాండ్

మహదేవపూర్: మండలంలోని వివిధ కేసుల్లో నిందితులైన నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రసాద్ సోమవారం తెలిపారు. అంబట్‌పల్లి గ్రామానికి చెందిన కోట్లడిన కేసులో ముగ్గురిని, మహదేవపూర్ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో గ్యాస్ సిలిండర్ల దొంగతనం కేసులో ఒక్కరిని మొత్తం నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కేసు నమోదు

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సీ) గ్రామానికి చెందిన పుల్ల రమేష్, మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన ఏలేటి శ్రీనివాస్‌లపై కేసు నమోదు చేసినట్లు సోమవారం ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన పుల్ల రమేష్ అతడి తల్లిని భూమి విషయంలో బూతులు తిడుతూ కొట్టుతున్నాడు. దీంతో అతని తల్లి మణెమ్మ ఫిర్యాదు చేయగా విచారించిన అనంతరం కేసు నమోదు చేశారు. అలాగే ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన ఏలేటి శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన ఏలేటి వెంకన్నకు సంబంధించి భూమి విషయంలో గోడవ పడి కరెంట్ మోటర్ స్టాటర్, కరెంట్ వైర్లు, వరినారుకు గడ్డి మందు కొట్టి నష్టం చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఏటూరునాగారం: శోభయాత్రలో భక్తులు, అర్చకులు



వాజేడు: చీకుపల్లి రామాలయం వద్ద..



ఎస్‌ఎస్‌తాడ్వాయి: రామాలయంలో..



వెంకటాపురం(ఎం): పూజలు నిర్వహిస్తున్న మహిళలు



మార్మోగిన శ్రీరామ నామస్మరణ

జిల్లా వ్యాప్తంగా ఊరూ వాడా శ్రీరాముడి నామస్మరణ సోమవారం మారుమోగింది. అయోధ్య భవ్య మందిరంలో మధ్యాహ్నం 12.30 గంటలకు అభిజిత్ లగ్న సమయంలో బాలరాముని(రామ్‌లల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జై శ్రీరామ్, జయజయరామ, జానకిరామా, అయోధ్యరామా అంటూ శ్రీరాముడిని స్మరిస్తూ ర్యాలీ తీశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షింతలు చల్లుకుని ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించారు.

- సాక్షి నెట్‌వర్క్



వెంకటాపురం(కె): భజన నిర్వహిస్తున్న భక్తులు



ఏటూరునాగారం: మంగళ హారతులతో స్వామివారి రథంతో కదులుతున్న మహిళలు



వెంకటాపురం(కె): సీతారామ, లక్ష్మణ, హనుమంతుల వేషధారణలో చిన్నారులు



వాజేడు: ధర్మవరంలో హనుమాన్ గుడి వద్ద..



కమలాపురం అంబేద్కర్ సెంటర్‌లో..



ఏటూరునాగారం: మజ్జిగను అందజేస్తున్న మర్వాడి షాపుల యజమానులు



బోరునర్సాపురంలో..



మంగపేట: నృత్యం చేస్తున్న మహిళలు



ఏటూరునాగారం: చిన్నారులతో ఎస్సై..



ఏటూరునాగారం: పారాయణం చేస్తున్న భక్తులు



వాజేడు: జగన్నాథపురంలో..



ఎస్ఎస్ తాడ్వాయిలో..



వెంకటాపురం(ఎం)లో..



మల్లంపల్లి సీతారామాంజనేయ ఆలయంలో..

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

వెంకటాపురం(కె): ప్రజలకు అండగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ అన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వత మండలంలో సోమవారం తొలిసారిగా ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎదిర నుంచి మండల కేంద్రం వరకు రహదారి మరమ్మతులకు గురైందని తక్షణమే రోడ్డుకు మరమ్మతు చేయాలని అన్నారు. మండలంలో తాగు, సాగు నీరు, వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో చాలా పాఠశాలలో తరగతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్

గదులు లేక, ఉపాధ్యాయుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే విద్యారంగలో నెలకోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రావుల పల్లి రాంప్రసాద్, తాల్లపల్లి రమేష్‌గౌడ్, అరికల తిరిపతిరావు, నవాబ్, మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి, సీనియర్ నాయకులు గుడవర్తి నర్సింహామూర్తి, వేల్పూరి లక్ష్మీనారాయణ, దామోదర్, జక్కుల సమ్మయ్య, శాంతమూర్తి, నాగేశ్వరావు, సర్పంచ్‌లు పూనెం శ్రీదేవి, పూజారి ఆదిలక్ష్మి ఉన్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు



రేగొండ: మాట్లాడుతున్న సీఐ వేణుచందర్



బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తున్న పోలీసులు

రేగొండ: వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ వేణుచందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధలను పాటించాలని సూచించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపొద్దని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలోని రామకిష్టాపూర్(టీ) శివారులో వాహన తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారికి, వాహన పత్రాలు సరిగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాల బారిన పడతారని, దాంతో శారీరకంగా, మానసికంగా నష్టపోవడంతో పాటు కుటుంబం రోడ్డున పడుతుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లకు రాయితీ కల్పించిందని ఈ నెల 31తో గడువు ముగుస్తుంది కావున రాయితీ చలాన్లను చెల్లించాలన్నారు. ఏఎస్సై ఇంతియాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, గంగరాజు, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు ఉన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని వేద వ్యాస ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా కామ అరవింద్, కరస్పాండెంట్‌గా రేష్మా, ఎంఈఓగా జంగిలి అఖిల్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోశాల వీరమల్లు, డైరెక్టర్లు చింతిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, పసునూటి రాజయ్య పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ రాజు

ములుగు రూరల్: జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభకనబర్చి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థి వంశీకృష్ణను సన్ రైజర్స్ హై స్కూల్ కరస్పాండెంట్ పెట్టం రాజును సోమవారం అభినందించారు. అలాగే సైన్స్ గైడ్ టీచర్ స్వామిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వాజేడు: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మండలంలో నేడు(మంగళవారం) పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామ కృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే పర్యటనను ప్రజలు విజయవంతం చేయడంతో పాటు వారి సమస్యలను నేరుగా చెప్పవచ్చని తెలిపారు.

నిబంధనల ప్రకారమే పెసా గ్రామసభ

వాజేడు: నిబంధనల ప్రకారమే భువనపల్లి, భీమవరం పెసా గ్రామ సభ నిర్వహించినట్లు శ్రీ సమ్మక్క సారక్క ట్రైబల్ షాండ్ అండ్ మొరమ్ క్వారీ కోపరేటివ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు పీర్ల సాంబశివ రావు, టింగ్ బుచ్చయ్య అన్నారు. మండల పరిధిలోని భువనపల్లి, భీమవరం సంఘ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ ఆదేశాల ప్రకారం అధికారులు నిబంధనలను పాటిస్తూ క్వారీకి సంబంధించిన పెసా గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. 1986లో వచ్చిన గోదావరి వరదల సమయంలో భీమవరం ముంపునకు గురి కావడంతో ఆ గ్రామ ఆదివాసీలు భువనపల్లికి వచ్చి ఇక్కడి వారితో కలిసి అన్నదమ్ములుగా జీవిస్తున్నారన్నారు. ఆదివాసీ ఐక్య సంఘల నాయకులు ఆదివారం భువన పల్లి, భీమవరం గ్రామాలకు వచ్చి ఇక్కడి వారిని విడదీసే ప్రయత్నాలను చేస్తున్నారన్నారని వాస్తవాలను గ్రహించాలని హితవు పలికారు. నర్సింహారావు, అశోక్, సరోజిని, ముత్తయ్య, ప్రసాద రావు, నాగేశ్వరరావు, మాణిక్యం, పాపారావు, సుమాంజలి ఉన్నారు.



మాట్లాడుతున్న సొసైటీ సభ్యులు

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి కొడెపాక రఘుపతి చేతుల మీదుగా డీటీఎఫ్ క్యాలెండర్, డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు సమ్మయ్య, జంపయ్య, చేరి ప్రభాకర్, సరళదేవి, విజయలక్ష్మీ, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రఘుపతి

జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపిక

భూపాలపల్లి అర్బన్: బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన మురహరి మధుసూదన్‌కు జాతీయ సేవా రత్న అవార్డును అందజేసినట్లు అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల కోసం కృషి చేస్తున్న వారిని, స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అవార్డులను అందజేయడం జరుగుతుందని రాధాకృష్ణ తెలిపారు. మధుసూదన్ సేవ కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందజేసినట్లు పేర్కొన్నారు.

వైద్యరత్న అవార్డుకు రమేశ్ ఎంపిక

కాటారం: బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందజేసే నేషనల్ అవార్డులో భాగంగా 2024 సంవత్సరానికి గాను వైద్యరత్న అవార్డుకు మండల కేంద్రానికి చెందిన వైద్యుడు సుంకు రమేశ్ ఎంపికయ్యారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ సోమవారం అవార్డు ఎంపిక, ఆహ్వానపత్రాన్ని హైదరాబాద్‌లోని కార్యాలయంలో రమేశ్‌కు అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టిల సాహిత్యాన్ని



అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకుంటున్న రమేశ్

ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు రంగాలకు చెందిన వారిని ఎంపిక చేసి అవార్డు అందజేస్తున్నట్లు నల్లా రాధాకృష్ణ పేర్కొన్నారు. ఫిబ్రవరి 11న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా రమేశ్‌కు అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ ఎంపిక పత్రాన్ని అందజేసిన వారిలో రాష్ట్ర అధ్యక్షుడు యం.యం.గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, సెలక్షన్ కమిటీ సభ్యుడు వంగ కుమారస్వామి ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

వాజేడు: గంజాయి, గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. గంజాయి, గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. ఎవరైనా పేకాట, కోడి పందేలు ఆడితే సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే బాలలను పనిలో పెట్టుకోవద్దన్నా రు. అనుమానితులు, కొత్తవారు గ్రామాల్లోకి వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.